సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా పంచాయతీ అధికారి సురేశ్

గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి సురేశ్

తిరుమలగిరి, జూలై 4 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ జిల్లా అధికారి సురేశ్ అన్నారు. మండల పరిధిలోని మొండిచింత తండా గ్రామ పంచాయతీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను సూచించారు. అనంతరం పారిశుధ్య పనుల వివరాలు, పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, సీహెచ్ఓ బిచ్చూనాయక్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలి : కరుణాకర్

నూతనకల్, జూలై 5 : బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలని సెర్ప్ ఏపీఎం కరుణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రతి నెలా మొదటి వారంలో క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సుమారు 15 నుంచి 20 మంది కలిసి రైతు మిత్ర సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంట్లో మరుగు దొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది నాగార్జునరెడ్డి, ముత్తయ్య, మల్లేశ్, గీత తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట, జూలై 5 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలంటే ముందు తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా విద్యాబోధన ఉండాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు యూనిఫామ్, బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై హెచ్ఎంలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోజువారి అటెండెన్స్‌ను పంపాలని డీఈఓను ఆదేశించారు. మంచి బోధన అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు, ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. ఈ ఏడాది మంచి ఫలితాలు వచ్చేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని, పాఠశాలల ఆకస్మిక తనిఖీ ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో డీఈఓ అశోక్, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

సూర్యాపేట : జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ పామ్ సాగు లక్ష్యం 2500 ఎకరాలుగా నిర్దేశించామని, ఏఈఓలతో కలిసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 2300 ఎకరాలను గుర్తించామని మిగతా 200 ఎకరాలను వెంటనే గుర్తించాలన్నారు. ఆదర్శ రైతులతో పంట సాగుపై టెక్నాలజీ గురించి వివరించాలన్నారు. ఎండు మిర్చీ సాగులో నర్సరీ దశ నుంచి పంట కాలం పూర్తయ్యే వరకు సాంకేతిక పరమైన సలహాలు అందించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పంటల నమోదు పక్కాగా ఉండాలి

పంటల నమోదు పక్కాగా ఉండాలని, అందుకు వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. సర్వే నంబర్ ఆధారంగా పంట వేసిన వెంటనే వివరాలు నమోదు చేయాలన్నారు. నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల శాంపిల్స్ సేకరించి వాటి ఫలితాల ఆధారంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణ మాఫీ విషయంలో ప్రభుత్వ మార్గ దర్శకాలు అందిన వెంటనే వ్యవసాయ, బ్యాంకు అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఏడీఏ సంధ్యారాణి, జగ్గూనాయక్, జగన్, స్రవంతి, అనిత, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- ఉద్యాన శాఖ అధికారి కన్నా జగన్

పెన్‌పహాడ్‌లో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి జగన్

పెన్‌పహాడ్, జూలై 5 : నమ్మకమైన నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చునని ఉద్యాన శాఖ అధికారి కన్నా జగన్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ప్రస్తుతం మార్కెట్‌లో అంతర్ పంటలుగా మిర్చి, కూరగాయలు, పత్తి, కందులు, పెసర్లు, వేరుశనగకు బాగా డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. వీటి సాగుకు గాను ఎకరాకు రూ.4200 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణసందీప్, పతంజలి ఆయిల్‌పామ్ కంపనీ సూర్యాపేట మేనేజర్ శశికుమార్, ఏఈఓలు సంధ్య, మనోజ్ కుమార్, గోపి, రైతులు ఇంద్రసేనారెడ్డి, మోహన్‌రెడ్డి, నవీన్, తూడి రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, మాధవరావు, అంజయ్య, ధర్మారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

తిరుమలగిరి : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

తిరుమలగిరి, జూలై 5 : మండల కేంద్రంలో నిరుద్యోగులు తలపెట్టిన టీజీపీఎస్సీ ముట్టడిలో భాగంగా బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో కారుపోతుల నరేశ్, పోతరాజు మల్లేశ్, పోతరాజు కృష్ణ, కందుకూరి బాబు, హరీశ్, నరేశ్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

మేళ్లచెర్వు : మండలంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్‌నాయక్‌తో పాటు బాణోతు సైదానాయక్, రూప్‌సింగ్ నాయక్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్వీ సూర్యాపేట మండలాధ్యక్షుడు బొడ్డు కిరణ్‌యాదవ్, గిరిజన సంఘాల నాయకులు బానోతు నర్సింహ, బానోతు హరీశ్‌నాయక్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నాగారం : మండల పరిధిలోని బీఆర్ఎస్, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి మల్లేశ్, బీజేవైఎం మండలాధ్యక్షుడు పడమటింటి గిరిప్రసాద్, దారం మహేశ్, కిరణ్, భార్గవ్, మహేశ్, రమేశ్, సతీశ్, బుచ్చిబాబు ఉన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో పీడీఎస్‌యూ నాయకులు బాణోతు చందర్‌రావు, సోడాసౌతు భిక్షం, వల్లపుదాసు వీరబాబులను ముందస్తుగా అరెస్ట్ చేశారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్‌ను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బొగ్గు గనుల వేలం ఆపాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం, సీపీఐఎంఎల్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీల నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 5 : బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని, నీట్ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా శుక్రవారం సీపీఎం, న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మా ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, జిల్లపల్లి నర్సింహారావు, వేల్పుల వెంకన్న, దండ వెంకట్‌రెడ్డి, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి పాల్గొన్నారు.

పార్టీ విస్తరణకు నడుం బిగించాలి : సీపీఐ

బొడ్రాయిబజార్, జూలై 5 : జిల్లా వ్యాప్తంగా సీపీఐ పార్టీ విస్తరణకు, ప్రజా సంఘాల నిర్మాణానికి శ్రేణులు ఉద్యమించాలని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్, చంద్రశేకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు, నారాయణ రెడ్డి, యాదగిరి, ధనుంజయనాయుడు, ఎల్లావుల రాములు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా నరేశ్‌గౌడ్

నాగారం, జూలై 5 : తుంగతుర్తి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన సుదగోని నరేశ్‌గౌడ్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శుక్రవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నరేశ్‌గౌడ్ మాట్లాడుతూ సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని తనపై నమ్మకం ఉంచిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్యయాదవ్, నీలం వెంకటేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, ALGUBELLI RAJASHEKHAR REDDY, S/o. Ashok Reddy, R/o. Madhava Yadavally (V), Narketpally (M), Nalgonda Dist. My Surname and name is Alugubelli Rajashekhar Reddy as per my Aadhar Card and Bank Pass Book. But my Surname and name is **Alugubelly Rajashekar** as per my school records. Above two names are belongs to my names only.
[TT-NLG]

PLOT FOR SALE

★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

నాగారంలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన నాయకులు, అధికారులు

అర్వపల్లిలో మాజీ జడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్ దంపతులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజా సేవ గొప్ప అదృష్టం : మాజీ ఎంపీపీలు

నాగారం, జూలై 5 : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి రుణపడి ఉంటానని, ఆయన వల్లే ప్రజా సేవ చేసే అవకాశం దక్కిందని నాగారం మాజీ ఎంపీపీ కూరం మణీవెంకన్న అన్నారు. మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ దారా శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మణిమాల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు : మాజీ జడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్

అర్వపల్లి, జూలై 5 : పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని, నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని మాజీ జడ్పీటీసీ సభ్యుడు దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అర్వపల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు జడ్పీటీసీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావుల మనీష, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కాసా వెంకటేశ్వర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, పెద్దయ్య, వెంకన్న, పులిచర్ల ప్రభు, మల్లేశ్, నాగరాజు, శ్రీకాంత్, దావుల గోపాల్, లింగయ్య, భూమయ్య, ప్రభు, వెంకన్న, కేలోతు రవీందర్, ఉపేందర్, ఉషయ్య, భూమయ్య, కోమారి శ్రీనివాస్, గోసుల విజయ్‌కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబద్ధతతో ప్రజా సేవ చేశా : మాజీ ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : ఐదేళ్ల పదవీ కాలంలో నిబద్ధతతో ప్రజాసేవ చేశానని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పదవీ విరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ ఇమామ్, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవ సంతోషంగా ఉంది : మాజీ ఎంపీపీ కుమారి

చివ్వెంల : ప్రజా సేవ ఎంతో సంతోషాన్నిచ్చిందని మాజీ ఎంపీపీ ధరావత్ కుమారీబాబూనాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఏంపీడీఓ సంతోశ్ కుమార్, తాసీల్దార్ కృష్ణయ్య, ఏఓ ఆశకుమారి, ఏపీఎం రాంబాబు, ఏంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, దిలీప్, ఏంపీటీసీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, జూలై 5 : పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్ పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా నేరేడుచర్ల టౌన్-1 ఫీడర్ పరిధిలోని రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల మార్పు పనులు జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి : సీపీఐ

గరిడేపల్లి, జూలై 5 : వానకాలం సీజన్ ప్రారంభమవడంతో రైతులకు అవసరయ్యే విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు బీమాపై అవగాహన కల్పించాలి : బుచ్చయ్యగౌడ్

నూతనకల్, జూలై 5 : కల్లు గీత కార్మికులకు అందిస్తున్న బీమాపై ప్రభుత్వం అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికులకు ఈ ప్రక్రియ గురించి పూర్తిగా తెలియదని, అవగాహన కల్పిస్తే సద్వినియోగం చేసుకుంటారన్నారు. నాయకులు మల్లయ్య, రామచంద్రు, ఉప్పులయ్య, శేఖర్, రమేశ్, నాగలింగం, వీరేశం తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి

హుజూర్‌నగర్‌రూరల్ , జూలై 5 : మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన రాగం నాగయ్యకు చెందిన రెండు బర్రెలు మేత కోసం మాచవరం పొలాల వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె వద్దకు వెళ్లగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాయి. వాటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి : ఐఎఫ్‌టీయూ

నూతనకల్, జూలై 5 : ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కమిటి సభ్యుడు సుంకిరెడ్డి శ్రీనువాస్‌రెడ్డి, నాయకులు దగ్గుల మల్లయ్య, జటంగి వీరమల్లు, గడ్డం పాపయ్య, సవనయ్య, దేవేందర్, వెంకన్న ఉన్నారు.

మాట్లాడుతున్న చింతబాబు మాదిగ

'దండోరా రజతోత్సవాలకు మాదిగలు తరలిరావాలి'

కోదాడ టౌన్, జూలై 5 : ఈ నెల 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగ దండోరా రజతోత్సవ వేడుకలను మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రజతోత్సవాలకు సీఎం రేవంత్‌తో సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాదిగ మేధావులు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం, పట్టణాధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, మండలలాధ్యక్షుడు బొల్లెపోగు స్వామి, కందుకూరి నాగేశ్వర్‌రావు, శ్రీను మాదిగ, బాబురావు, రాంబాబు, సోమ నర్సయ్య, గురువయ్య, వీరబాబు పాల్గొన్నారు.

పింఛన్ పెంపును వెంటనే చేపట్టాలని ధర్నా

బొడ్రాయిబజార్, జూలై 5 : దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4వేలు పెంచుతామన్న పింఛన్‌ను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చింత సతీశ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజన్న, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రవి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కర్ల విజయరావు, రావి స్నేహలత చౌదరీ, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబయ్య, కార్యదర్శి మిద్దె సైదులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలని వినతి

మఠంపల్లి, జూలై 5 : మండలంలోని గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమికి హక్కు పట్టాలివ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా పాండునాయక్, జిల్లా అధ్యక్షుడు మాలోతు బాలూనాయక్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. సీపీఎం నాయకులు సయ్యద్ రన్‌మియా, పొడిచెట్టి రాము, దాట్ల వీరబ్రహ్మచారి, కేశనాయక్, శ్రీను, లింగనాయక్, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

దూదియతండా రోడ్డును డబుల్ లైన్‌గా మార్చాలని ఆందోళన

చిలుకూరు, జూలై 5 : గుంతలమయంగా మారిన చిలుకూరు నుంచి దూదియతండాకు వెళ్లే రోడ్డును డబుల్ లైన్‌గా మార్చాలని రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతల్లో నీళ్లు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కొల్లు నర్సయ్య, సాతులూరి గురువయ్య, అల్సకాని జనార్దన్, కొల్లు సత్యనారాయణ, బూర లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుపై ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలి : సైదులు

కోదాడ రూరల్, జూలై 5 : సీపీఎస్ రద్దుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక అందించాలని టీఎస్‌సీపీఎస్ఈయూ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో కూడా ప్రకటించినట్లు పేర్కొన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

కోదాడ రూరల్, జూలై 5 : కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడెం పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ ఎస్ఎస్పీ క్యాంపునకు చెందిన మామిడి గోపి పలు పోలీసు స్టేషన్ల పరిధిలో బైకులు, ఆలయ హుండీలు, గుడి గంటలు, ఆటో చోరీ చేశాడు. వాటిని విక్రయించేందుకు తరలిస్తుండగా కోదాడ పట్టణ శివారులోని హుజూర్‌నగర్ ఫ్లై ఓవర్ సమీపంలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి రెండు బైకులు, ఆటో, నాలుగు ఇత్తడి గుడి గంటలు, నగదు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

మండల ప్రత్యేకాధికారిగా డీఈఓ అశోక్

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఈఓ అశోక్

నాగారం, జూలై 5 : మండల ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం జూలై 3న ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనలో భాగంగా సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్ నాగారం మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గ్రామస్థాయి ప్రత్యేకాధికారులను సమన్వయ పర్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ దార శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- ఆర్డీఓ వేణు మాధవరావు

మోడల్ స్కూల్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణు మాధవరావు

ఆత్మకూర్.ఎస్, జూలై 5 : ధరణిలో పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు. ఆత్మకూర్.ఎస్ తాసీల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం మోడల్ స్కూల్లో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు